భారత్ సమాచార్.నెట్

BHARATH SAMACHAR DIGITAL

23, సెప్టెంబర్ 2025, మంగళవారం

భారత్ సమాచార్

# దారుణం.. అన్నను చంపిన తమ్ముడు



**భారత్ సమాచార్.నెట్, ములుగు**: జిల్లాలో దారుణ ఘటన జరిగింది. వెంకటాపురం మండలంలోని చిరుతపల్లి గ్రామంలో భూ తగాదాల కారణంగా జరిగిన గొడవలో అన్నను తమ్ముడు హత్య చేశాడు. గత కొన్ని రోజులుగా భూమి విషయమై ఇద్దరు అన్నదమ్ముల మధ్య గొడవలు జరుగుతున్నాయి. సోమవారం వారి మధ్య వాగ్వాదం పెరిగి, తమ్ముడు తన అన్న తలపై ఇనుప రాడ్డుతో బలంగా కొట్టడంతో అతను అక్కడికక్కడే మరణించాడు.

సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. ప్రత్యక్ష సాక్షుల నుంచి, గ్రామస్థుల నుంచి పోలీసులు వివరాలు సేకరించారు. ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు పోలీసులు తమ తదుపరి విచారణ తర్వాత వెల్లడించే అవకాశం ఉంది.

## మరిన్ని కథనాలు

మేడారంలో మంత్రి సీతక్క పర్యటన!

© 2025 Bharath Samachar